ప్రశ్నిస్తే..అక్రమ అరెస్టులా..!

అరెస్టులు కొత్త కాదు: ప్రజల తరపున కొట్లాడుతాం

సీఎం దిష్టి బొమ్మ దహనంలో బీఆర్ఎస్ నాయకులు

బంజారాహిల్స్,డిసెంబర్ 6: రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్ట్‌లను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన నిరసన కార్యక్రమాల నేపథ్యంలో ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో పార్టీ ముఖ్య నాయకులు, కార్పొరేటర్లను గృహ నిర్బంధం చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డిని ఎమ్మెల్యే కాలనీలోని ఆయన ఇంట్లో గృహ నిర్బంధం చేయగా జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్‌ను ఫిలింనగర్‌లో హౌస్ అరెస్ట్ చేశారు.

● బీఆర్ఎస్ నాయకుల అరెస్టు.. విడుదల

ఎర్రగడ్డ: బోరబండ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. ఉదయం 7.30 గంటలకే ఆ పార్టీ నాయకులు నాగారపు విజయకుమార్, హెచ్.రమేష్‌యాదవ్ నివాసాలకు వెళ్లిన పోలీసులు ఆ ఇద్దరిని వాహనంలో బోరబండ పీఎస్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్‌తో పాటు పలువురు నేతలు ఠాణాకు వెళ్లి విజయకుమార్, రమేష్‌యాదవ్‌లను పరామర్శించారు.

● రాష్ట్రంలో పోలీసుల పాలన

శంషాబాద్ రూరల్: రాష్ట్రంలో పోలీసుల పాలన కొనసాగుతుందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. శంషాబాద్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులను ఇంటి వద్ద నిద్రలేవకముందే అరెస్టులు చేసి ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసుల తీరుపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసుల పాలన కొనసాగుతుందని విమర్శించారు. అరెస్టు చేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు చిన్నగండు రాజేందర్,హన్మంతు, రాచమల్ల రమేష్, గుండి చరణ్, వెంకట్‌రెడ్డిలతో పాటు పలువురు ఉన్నారు.

● రాజేంద్రనగర్‌లో.....

రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ధర్మారెడ్డి,బీఆర్ఎస్ నాయకులను రాజేంద్రనగర్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ప్రేతం రాజ్,గిరిబాబు,నవీన్‌కుమార్,చిరంజీవి,శివ,చిన్న గౌతమ్ తదితరులు ఉన్నారు.

● అక్రమ అరెస్ట్‌లతో అయ్యేదేం లేదు..

జూబ్లీహిల్స్: అక్రమ అరెస్ట్‌లతో అయ్యేదేం లేదని.. యూసుఫ్‌గూడ డివిజన్ కార్పొరేటర్ బండారి రాజ్‌కుమార్ పటేల్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ పోలీసులు శ్రీకృష్ణానగర్‌లోని కార్పొరేటర్ నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు.

కార్పొరేటర్ దేదీప్యను హౌస్ అరెస్ట్ చేసిన మధురానగర్ పోలీసులు

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావల కోళ్ల నాగరాజ్‌తో పాటు పార్టీ నాయకులను హౌస్ అరెస్ట్ చేసిన పోలీస్‌లు

ఉప్పర్‌పల్లిలో రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ధర్మారెడ్డితో పాటు పార్టీ నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తీసుకెళ్తున్న పోలీసులు

● సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం శంషాబాద్ మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు శంషాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో లీగల్‌సెల్ అధ్యక్షుడు కొన్నుమొల్ల శ్రీనివాస్,పరందాములు,భానుచందర్,శివముదిరాజ్, రాచమల్ల రమేష్, భాస్కర్,దర్శన్, మురళిగౌడ్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

బోరబండ ఠాణాలో బీఆర్ఎస్ నాయకులు విజయకుమార్, రమేష్

● కార్పొరేటర్ దేదీప్య హౌస్ అరెస్ట్

వెంగళరావునగర్:తవెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ నేతలు అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఛలో ట్యాంక్ బండ్‌కు వెళ్లకుండా మధురానగర్ పోలీసులు అడ్డుకున్నారు.

ఫిలింనగర్‌లో జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెంకటేశ్‌ను గృహ నిర్బంధం చేసిన పోలీసులు

యూసుఫ్‌గూడలో కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్‌ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు →

● హామీలు నెరవేర్చక అరెస్టులా..

బండ్లగూడ: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చడం చేతకాని ప్రభుత్వం బీఆర్ఎస్ నేతలపై తమ ఆక్రోశాన్ని వెల్లగక్కుతున్నారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ట్యాంక్ బాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నాకు వెళ్లకుండా హౌస్ అరెస్ట్ చేశారు.

శంషాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

14నుంచి మిసెస్ క్వీన్ తెలంగాణ ఆడిషన్స్

అందంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడంలో అందాల పోటీలు దోహదపడుతాయని, అమ్మాయిలతో పాటు పెళ్లయిన మహిళలకు కూడా పోటీల్లో పాల్గొంటూ తమలోని ప్రతిభకు మెరుగుపర్చుకుంటున్నారని ప్రముఖ సినీ హీరోయిన్లు ఇంద్రజ,రాశి అన్నారు. జీ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'మిసెస్ క్వీన్ తెలంగాణ' పోటీల కర్టెన్ రైజర్ కార్యక్రమం శుక్రవారం ఫిలింనగర్‌లోని ఫిలించాంబర్‌లో నిర్వహించారు. హీరోయిన్లు ఇంద్రజ, రాశి అందాల పోటీలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ నెల 14నుంచి 21 వరకు ఆడిషన్స్ నిర్వహించనున్నామని, ఫైనల్స్ పోటీలు డిసెంబర్ 28న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో కనుల పండువగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. – బంజారాహిల్స్

సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

శంషాబాద్ రూరల్ : సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు అజీజ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు శుక్రవారం ఎంఈవో కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమైయ్యారని విమర్శించారు. మా డిమాండ్లను పరిష్కారం చేయనిచో ఈ నెల 10 నుంచి పూర్తి స్థాయిలో విధులు బహిష్కరించి సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం ఎంఈ వో, ఎంపీడీవోలకు వినతి పత్రాలు అందజేశారు.

ఎంఈవోకు వినతి పత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ప్రజా సమస్యలపై పోరాడాలి

బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎమ్మెల్సీ కవిత దిశా నిర్దేశం

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో మాట్లాడుతున్న మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తదితరులు

మణికొండ, డిసెంబర్ 6: బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తల బలం మెండుగా ఉందని, పార్టీ బలోపేతంలో ప్రతి ఒక్కరు మరింత కష్టపడాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అధ్యక్షతన శుక్రవారం కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు ఆమెతో పలు విషయాలపై చర్చించారు. అనంతరం కవిత మాట్లాడుతూ ప్రతి నాయకుడు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎవరు అధైర్యపడవద్దని ప్రజా సమస్యలపై కలిసికట్టుగా పోరాడాలన్నారు. ప్రభుత్వాలు చేస్తున్న ప్రజావ్యతిరక విధానాలను ప్రశ్నిస్తూ ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుంబగళ్ల ధనరాజ్, రూపా రెడ్డి, ఉపేంద్రనాథ్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, మాల్యాద్రినాయుడు, యాలాల కిరణ్, కీర్తి లతాగౌడ్, విజయలక్ష్మి, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరిఫ్, దిలీప్, ఆరిఫ్ మొహ్మద్, రామసుబ్బా రెడ్డి, ప్రవీణ్, కృపాకర్, రఫీక్, టైగర్ రేఖ, సుజాత, మం జు, భాను, రమ్య, మోనేశ్, తిరుపతి, అశోక్, రవిసాగర్ పాల్గొన్నారు.

నెక్లెస్‌రోడ్డులో దివ్యాంగుల అవగాహన వాక్

నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజా వద్ద దివ్యాంగుల అవగాహన వాక్ నిర్వహించారు. ఈ వాక్‌ను ముఖ్య అతిథులుగా హాజరైన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం ప్రతినిధులు కొల్లి నాగేశ్వర్ రావు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు. – ఖైరతాబాద్, డిసెంబర్ 6

ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా..

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 6: విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 1104 యూనియన్ బాధ్యతాయుతంగా ముందుకెళ్తుందని రాజేంద్రనగర్ డివిజన్ యూనియన్ అధ్యక్షుడు ఏ.శ్రీహరిరావు అన్నారు. యూనియన్ పదవీకాలం పూర్తి కావడంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాజమాన్యం ఆదేశాల మేరకు సంస్థ అభ్యున్నతితో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. మూడేళ్లల్లో యూనియన్ ఉద్యోగుల వేతనాలు, పదోన్నతులు, బదిలీలలో న్యాయం జరిగే విధంగా పని చేశామన్నారు. ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. త్వరలో నూతన కమిటీని ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలను నిరంతరం పరిష్కరించడానికి పని చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డివిజన్ విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం కార్యదర్శి అజీమ్, అడిషనల్ డివిజన్ ప్రెసిడెంట్ డి.శ్రీనివాస్, అడిషనల్ సెక్రటరీ రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశాజ్యోతి డా. బీఆర్ అంబేద్కర్

వ్యవసాయ యూనివర్సిటీ: భారత రాజ్యాంగ నిర్మాత, డా. బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవన్‌లో వీసీ అల్దాస్ జానయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బీఆర్ అంబేద్కర్ మన అందరి కోసం నిరంతరం అహర్నిశలు కృషిచేశారని గుర్తు చేశారు.

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో

మణికొండ: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా కార్యదర్శి పుట్లగారి గణేష్ మాదిగ ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామేశ్వరం యాదగిరి, రామేశ్వరం కిరణ్‌మాదిగ, అశోక్‌మాదిగ, పెద్దపులి వెంకటేష్‌మాదిగ, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు భిక్షపతియాదవ్, బీజేవైఎం సురేష్‌ముదిరాజ్, రామేశ్వరం పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

మైలార్‌దేవ్‌పల్లి: మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని హైదర్‌గూడ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు. శుక్రవారం హైదర్‌గూడ బీజేనికి పూలమల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సోమారం రవీందర్, సోమారం రాజ్‌కుమార్, మద్దూరి బాలసుబ్రహ్మణ్యం, మద్దూరి బాలమురళీకృష్ణ, కొత్తూర్ మల్లేష్, చిత్తారీ, జె.శ్రీను, సుధాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బోరబండ బస్ టెర్మినల్ చౌరస్తాలో..

ఎర్రగడ్డ: బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. బోరబండ బస్ టెర్మినల్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, లడ్డు, ఏడీ మధు, బొట్టుశివ తదితరులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కమిటీ నాయకులు బొట్టుశివ, జైభీమ్ యాదగిరి, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సాగర్‌గౌడ్ ←

వ్యవసాయ యూనివర్సిటీలో

కోకాపేట్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

యూసుఫ్‌గూడలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



హైదర్‌గూడ బీజేఆర్ కమ్యూనిటీహాల్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అసోసియేషన్ సభ్యులు

రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో..

బండ్లగూడ: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో జై బీమ్ జై రామ్ ఉత్సవాల కమిటీ అధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్నారు. కార్పొరేటర్‌లు అర్చనజయప్రకాశ్,తోకల శ్రీనివాస్‌రెడ్డి,శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ పాల్గొన్నారు.

బండ్లగూడలో...

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండ్లగూడ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ సాగర్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు.

నిమ్నజాతుల అభ్యున్నతి కోసం అంబేద్కర్ కృషి

హిమాయత్‌నగర్: నిమ్నజాతుల అభ్యున్నతి కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం రక్షణ కవచంలాగ నిలుస్తోందని బాబూ జగ్జీవన్ రామ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ పి.సత్యనారాయణరెడ్డి అన్నారు.నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అంబేద్కర్ చిత్ర పటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు.

అందరికి సమాన హక్కులు అందాలి...

అందరికి సమాన హక్కులు, ఫలాలు అందాలనే లక్ష్యంతో ఎన్నో ఆటు పోటులను ఎదుర్కొని బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర అన్నారు.హిమాయత్ నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

యూసుఫ్‌గూడలో

జూబ్లీహిల్స్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని యూసుఫ్‌గూడ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆదేశాలతో.. కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు యూసుఫ్‌గూడ అంబేద్కర్ సర్కిల్, లక్ష్మీనరసింహనగర్‌లలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

బోరబండ బస్ టెర్మినల్ చౌరస్తాలో ..

నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

ఘనంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన

హాజరైన బీఆర్ఎస్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 6 : శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగూడలో స్థానిక కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మీశ్రీకాంత్‌యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో పోచమ్మ ఆలయం నూతనంగా నిర్మాణం చేశారు.వారం రోజుల నుంచి పూజలు నిర్వహించిన అనంతరం శుక్రవారం విగ్రహ ప్రతిష్టాపన చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరక్టర్ బుర్కుంట సతీష్, లీగల్‌సెల్ అధ్యక్షుడు కొన్నుమొల్ల శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాలను నిర్మాణం చేయడంతో ప్రజలలో భక్తి పెరుగుతుందని వివరించారు.

రాళ్లగూడలో పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న కార్తీక్‌రెడ్డి, తదితరులు

నిషేధిత సిగరెట్ల విక్రయం.. పాన్‌షాపుపై కేసు

బంజారాహిల్స్: నిషేధిత సిగరెట్లను విక్రయిస్తున్న ఓ పాన్‌షాపు నిర్వాహకుడిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నం.2లో అన్నపూర్ణ స్టూడియోస్‌కు వెళ్లేదారిలో ఉన్న పాన్‌షాపులో ప్రభుత్వం నిషేధించిన పలు బ్రాండ్లకు చెందిన సిగరెట్లను విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో డన్‌హిల్, ఎస్సే గోల్డ్, డేవిడోఫ్, ఎల్‌అండ్‌ఎం తదితర బ్రాండ్లకు చెందిన సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పాన్‌షాపు నిర్వాహకుడు మహ్మద్ బిన్‌అలీపై క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దివ్యాంగులకు చక్రాల కుర్చీలు పంపిణీ

దివ్యాంగులకు చక్రాల కుర్చీలు పంపిణీ అనంతరం సత్కరిస్తున్న దృశ్యం

జూబ్లీహిల్స్,డిసెంబర్ 6 : దివ్యాంగులకు మనోధైర్యం కల్పించి చేయూతనిస్తే అద్భుత విజయాలు సాధిస్తారని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రహ్మత్‌నగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అధికారులు దివ్యాంగుల సాధికారత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు చక్రాల కుర్చీలను పంపిణీ చేసి వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూసీడీ డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటకిషన్ రావు, సీఓలు ప్రశాంత్, వెంకటయ్య, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

అవుటర్‌పై అదుపుతప్పిన లారీ

బండ్లగూడ,డిసెంబర్ 6 : డ్రైవర్ నిద్ర మత్తులో ఉండడంతో టస్కర్ అదుపుతప్పి చెట్ల పొదలలోకి దుసుకెళ్లింది.ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...శుక్రవారం మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో టస్కర్ లారీ గచ్చిబౌలి నుంచి శంషాబాద్ వైపు వెళ్తుండగా డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకున్నాడు.దీంతో టస్కర్ అదుపుతప్పి అవుటర్ రింగ్‌రోడ్డు డివైడర్‌ను ఢీకొని చెట్ల పొదలోకి వెళ్లింది.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.272 of 2024
Between
SHIRIRAM RAGHAVENDRA CHITS BR. Mahabubnagar ... **Disputant**
And
Babhiya Nayak and others ... **Opponents**
To
NOTICE
3. V. Ganesh S/o V. Valya Naik, Aged 48 years, Occ: Head Constable (SPF) H.C.No.1387, O/o TS SPF, TS GENCO, Nagarjuna sagar, Hydrabad, Nalgonda (D), R/o H.No.6-3-1247/1, Rajnagar, Somajiguda, Hydrabad town & Dist.
...Opponents 1 to 5
Claim for Recovery of Rs. 7,79,550/- (Rupees Seven Lakhs seventy nine thousand five hundred fifty only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **28-12-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415